# గిల్టీ

'మానస'

నందనవనమన్నా, గోపికా నగరమన్నా, ప్రేమ నగరమన్నా ఏవన్నా తక్కువే అయిపోతుంది రామకృష్ణా బీచ్‌ని

మండుటెండా కాలంలో,ఆది వారం సాయంత్రం దాని శోభని వర్ణించడం అంత సులువుకాదు.

పేరుకి తగ్గట్టే ప్రేమజంటలు గుంపులు గుంపులుగా జన సమూహాలు, పని ఒత్తిడికి శ్రమ చెంది విశ్రాంతి తీసు కుందామన్నా ఉద్యోగస్తులూ, వయసు మళ్ళిపోయిన వాళ్ళూ, ఎందరెందరో హాయిగా గడుపుతారు ఆ సముద్రతీరాన

ఈ వారం మామూలుగా లేదు। కళ కళ లాడుతోంది. రంగు రంగుల చీరెల్లో, పైజామాల్లో, లుంగీల్లో, ప్యాంట్లల్లో అమ్మా యిలు దగ దగ మెరిసిపోతున్నారు

చుట్టూ చూస్తున్నాను అంతకన్నా ఏం చెయ్యాలో తోచడంలేదు ప్రక్కన 'స్నేహితుడు' అనబడేవాడు లేడు 'ప్రేయసి' అనబడే చందనపు బొమ్మా లేదు। అసలిలాంటి చోటికి రావటం మానే యడం మంచిదేమో వంటరిగా రావటం కన్నా।

అదే దిగులుతో ఆశగా చూస్తున్నాను తెలిసిన వాళ్లెవరైనా తగుల్తారా అని

కళ్లు చేటంత చేసుకుని మరీ చూస్తు న్నాను అలా నా అన్వేషణలో గంట దాటిందని నాకే అనిపించలేదు ఇక ఎదురు చూడవలసిన అవసరం లేకపోయింది వేల మంది జనంతో కిట కిటలాడుతున్న ఆ ప్రదేశం వెంటనే నిర్మానుష్యం అవాల్సిన పరిస్థితి నిమిష మాత్రం హెచ్చరికన్నా లేకుండా ఏర్పడింది

"ఏమిటీ వాన ? దరిద్రం" గొణు క్కుంటూ పరిగెత్తారు జనాలు

చేసేది లేక నేనూ వాళ్ళనే అనుసరిం చాను

అయితే ఊరికి మూలగా, మూడు మైళ్ళ దూరంలో ఉన్న ఆ బృందావనంలో తలదాచుకోడానికి రెండే, రెండు తావులు। అవి

కాఫీ రూపాయిన్నరిచ్చి త్రాగే (త్రాగ గలిగిస్తే) పెద్ద వాళ్లు విలాసంగా ప్రకృతిని చూస్తూ కూర్చునే అద్దాల రెస్టారెంటూ ప్రపంచాన్ని పరమ పద సోపానానికి దారి చూపే సాక్షాత్ భగవ స్వరూపుడైన

శ్రీరామ కృష్ణ పరమహంస పద్మాసనంలో కూర్చున్న తైలవర్ణ చిత్రాన్ని పొందు పరచిన పునీతమైన రామకృష్ణ మఠ ఆశ్రమం తలదాచుకోడానికి తావులు ఈ రెం డే!

జనం బలంకొద్దీ పరిగెడుతున్నారు

అద్దాల సౌధంలో కాళీ లేదనో, మట్టి కాళ్ళవల్లా, లాభంలెని జనాలవల్లా మెరుగు పోతుందనో మరెందుకో దాని తలు పులు మూసుకు పోయాయి

జనాలు ఇవేం పట్టించుకోకుండా పరి గెత్తారు

రామకృష్ణ ఆశ్రమం దగ్గర ఆగి పోయాయి పరుగులు !

* * *

పిల్లలూ, పెద్దలూ, కాలేజీ కుర్రాళ్లూ, వేరుశనగపప్పు జంగిడి వాళ్ళూ, వీళ్ళు వాళ్ళని లెక్కలేదు, అంతా చేరిపోయారా ఆశ్రమ వరండా నిండా!

సాయంత్రం తలనొప్పిగా ఉన్నా, రూపాయిన్నరిచ్చి కాఫీ త్రాగలేని నా పరి స్థితిని నేనే ఓదార్చుకుంటూ 'వెలకమ్' అని బోర్డు ఉన్నా ఖాతరు చెయ్యకుండా అలా ఇసకలోనే కూర్చుండి పోయిన నేను, తలదాచుకోడానికి పరిగెత్తుకుంటూ వెళ్ళగానే 'డోంట్ కమ్' అన్నట్టు అద్దాల సౌధం భయంకరంగా చూసిన చూపుకి ప్రత్యేకంగా బాధ పడలేదు అందుకే నలుగురితోపాటు అలా రామకృష్ణ ఆశ్రమ వరండా మీదకి చేరిపోయాను వాన జోరుగా కురుస్తోంది ఉరుములూ మెరుపులూ మధ్యలో పిల్లల అరుపులూ, ఏడుపులూ

వర్షం మరింత ఉధృతిమైంది, వాతా వర్ణం చికాగ్గా ఉంది అంతసేపూ రుమాల్తో తల తుడుచుకోడమే పనైన నా దృష్టి కొందరి వ్యక్తుల మీద పడి అలా ఉండి పోయింది! అదొక చిన్న కోలాహలం!

ఆ కోలాహలంలో ఓ అమ్మాయి

చుట్టూ, గడ్డాలూ, మీసాలూ, క్రాపులూ ఏకమైన ఓ అరడజను స్వరూపాలు,

వీళ్ళ మధ్యలో పడ్డ ఆ అమ్మాయి పరి స్థితి వర్ణనాతీతం ! సభ్యత మరచి అలా చూస్తూ ఉండిపోయాను

అయితే నా దృష్టిలో నిలిచి పోయింది ఆ అమ్మాయికాదు "సుధాకర్"

ఇది ఆశ్చర్యం మాత్రమే కాదు బాధ కూడా!

సుధాకర్ ఇలా అయిపోయాడే అన్న చెప్పుకోలేని బాధ

మనసు చివుక్కుమంది

సుధాకర్ ఎవరో చెప్పాలి కదూ ?

అతను మా యింటివాళ్ళ నాలుగో అబ్బాయి!

"ఇంటివాళ్ళ అబ్బాయిగురించి బాధ పడ్డం దేనికి?" అంటే చెప్పక తప్పదు

సుధాకర్ చురుగ్గా చదివి, ఎప్పుడూ ఫస్టున పాసయ్యే యూనివర్సిటీస్టూడెంట్. అతను ఇవాళో, రేపో పెద్ద హోదాలోకి రావలసినవాడు అతనిమీదవాళ్ళకుటుంబం ఎంతో ఆశ పెట్టుకుంది

అందుకే పరిస్థితుల వలయానికి వాపోతున్నాను,

లైట్లుపోయాయి ఉన్నట్టుండి!

గాలి హోరు విపరీతం అయింది తలుపులు దబీమని కొట్టుకుంటున్నాయి మనుషులే కొట్టుకుపోయేంతగా పీలయ్యాను ఓ రెండు నిమిషాలు!

గాలి తగ్గిపోయింది మసగ్గా లైట్లు వెలగాయి సరిగ్గా కనపడని మసక వెలుతుర్లో ఆ దృశ్యం స్పష్టంగా చూశాను ప్రక్కనెక్కడో ముసిముసి నవ్వులు ! తలుపు గొళ్ళెంమీద పడిపోయిన రెండున్నరగజాల ఓణీని మళ్ళీ ధరిస్తోంది ఆమె

ఒకటిమాత్రం చెప్పగలను !

మనుషుల్ని సహితం కూలద్రోసే గాలే వీచింది కానీ ఆ అమ్మాయి ఒంటిమీదే ఓణీని మాత్రం 'గాలి' పారద్రోయలేదు

కళ్ళనీళ్ళపర్యంతమైన ఆ అమ్మాయి గుండె రాయిచేసుకొని చెప్పులు విప్పి, ప్రార్ధనా మందిరంలోకి కాలుపెట్టింది

నలుగురితోపాటు నా తల అటు తిరిగిపోయింది

లోపలికెళ్ళిన ఆ అమ్మాయి ఐదునిమిషాలకన్నా ఎక్కువ ఉండకుండా వెనక్కి తిరిగొచ్చేసింది వెనక్కి, వెనక్కి నక్కుతూ గుమ్మందాటి ఓ రెండడుగులు వేసి ఒక ఊతకి ఆనుకుని నిల్చుండిపోయింది

• • •

"రావుగారూ " ఆల్మోస్ట్ కాళ్ళ మీద పడిపోయాడు సుధాకర్

"ఛ! తప్పు! లే సుధా!" అనునయంగా లేవదీశాను మొహం ప్రక్కకి తిప్పుకొని కిటికీ దగ్గరకెళ్ళిపోయాడు సుధాకర్ ఈజీచైర్లో నడుంవాల్చి అతని వైపే చూస్తున్నాను

"అంతదాకా ఎంతో సరదాగా మాల

---

"ఆ డాక్టర్ నిజంగా చాలా గొప్పవాడు గత సంవత్సరం ఒక చిన్న ఆక్సిడెంట్‌లో నేను గాయపడితే నా గాయాలన్నీ ఒక నెలలో మాన్పించి మళ్ళీ మామూలు మనిషిని చేసేశాడు "

"అబ్బో! వెరీనైస్! ఆ డాక్టర్ హస్తవాసి బాగున్నట్టుంది."

"అవునవును ఆయన బిల్లులు చెల్లించడానికి నా కారును మాత్రం అమ్మేయాల్సి వచ్చింది "



తిని ఏడిపించాలనే అనిపించింది రావు గారూ " సుధాకర్ చెప్పడం మొదలు పెట్టాడు

"అయితే, ఆ అమ్మాయి పేరు మాల తన్నమాట" మనసులోనే అనుకున్నాను,

"అందుకే సాయంత్రం అయిదునుంచీ వెంట తరుముతూనే ఉన్నాం అంద కుండా తప్పించుకు తిరుగుతోంది

ఒకటి మాత్రం నిజం రావుగారూ మీరు నమ్మాలి! ఆ అమ్మాయినా పరిస్థితి లోకి తోసింది నేనుకాదు

"నేనిప్పుడేం అనలేదే సుధా ..?"

"అదికాదు రావుగారూ! నేను మీకు కొంత చెబితేగానీ నా మనసు కుదుట పడదు"

"అయితే చెప్పు!" చెప్పాడు

అతను చెప్పింది మీకువినిపించేముందు నేను చెప్పే 'మాలతి కథ' వినండి

మాలతి ఎందుకు లోపలికెళ్లింటుంది?

ఎవడో పైటలాగితే, నిర్లిప్తంగా తీసుకున్న ఆమె 'తను అక్కడ్నుంచి నిష్క్రమిస్తే చాలు' అన్నీ సర్దుకుంటాయన్న ఆలోచనకి వచ్చి, నలుగురిలో ఒకర్ని వేలెత్తి చూపడమూ, నలుగురిమధ్యలో తనొక 'వాల్‌పోస్టర్' గా నిలిచిపోవడమూ వగైరాలకి తావునివ్వకుండా ఉండేందుకు ప్రార్థనా మందిరంలోకి వెళ్ళి ఉంటుంది

ఇది అందరూ ఊహిస్తారు

మరైతే ఎందుకు వెంటనే తిరిగొచ్చింది ?

దానికి సమాధానం ఒక్క మాటలో దొరకదు

ప్రశాంతంగా, నిర్మలంగా, మనోవికాసంగా, నిశబ్దంగా ఉన్న ఆ మందిరంలో మధ్యగా ఉన్న శ్రీ రామకృష్ణ పరమహంస తైలవర్ణ చిత్రాన్ని తన్మయంగా చూస్తూ ఉండిపోయేసరికి వెనుక నుంచి ఎవరో "కూర్చోమ్మా!" అన్నారు

అది విని కొందరు ప్రక్కకి, మరి కొందరు ముందుకి వెనక్కి చూడటం మొదలెట్టారు

మాలతి మాట్లాడకుండా కూర్చుంది తడిసిన బట్టలనుండి నీళ్ళు క్రిందనున్న తివాసీమీదకి జారుతున్నాయి రెండున్నర గజాల ఓణీ ఒళ్లు పూర్తిగా కప్పలేక పోతోంది

అదీగాక చుట్టూ చూస్తే

ఏడుగజాల జరీచీరెలు నిండుగా కప్పుకొని కూర్చున్న ముత్తయిదువులు


వెనక్కి తిరిగింది

అంతే !

ఆ ప్రక్కనించి లోపలికొస్తున్న వ్యక్తిని చూసి గబుక్కున లేచి పూర్ణ మందహాసంలో ఉన్న రామకృష్ణుని మన్నించమని దీనంగా కోరుతున్నట్టుగా ఆ వర్ణచిత్రాన్ని తదేకంగా చూస్తూ వెనకడుగులు వేసుకుంటూ సింహద్వారం దాకా వచ్చి, మరో అంగుళం కూడా వెనక్కి వెళ్లడానికి వీలులేని పరిస్థితుల్లో ఒక ఊతకి ఆనుకుని నిల్చుండిపోయింది ఇందాక, నలుగురిలో సంచలనం కలుగకూడదనీ నలుగురిలో తనొక వాల్‌పోస్టర్ కాకూడదనీ గత్యంతరమై ప్రార్థనా మందిరంలోకి జొరపడింది

ఇప్పుడు

పరమ పావనమైన ఆ మందిరంలో కూడా అవే శక్తులు జొరపడ బోతున్నా




మనీ, ధ్యానంలో నిమగ్నమైన ఆ ప్రశాంత మూర్తులలో కూడా మాలతి అక్కడ కూర్చోడంలో 'గిల్టీ' ఫీలై ఇవతలి కొచ్చేసింది

"క్రిస్టియన్ రా " ఎలా నిలబడగల దక్కడ? అందుకే, వెనక్కొచ్చాడు " ఆమె వెనకాల గడ్డాలూ మీసాలూ, క్రాఫులూ ఏకమైన గొంతుకలు

* * *

"నా జీవితంలో జరిగిపోయిన ఇరవై ఏళ్ళలో ఎప్పుడూ తట స్థించలేదు ఇలాంటి విచిత్ర పరిస్థితి రావుగారూ " సుధాకర్ ఇందాక చెప్పింది మీకు చెబుతున్నాను నాకు దేవుడి మీద నమ్మకం లేదు పండగలకి తల మీద స్నానాలూ వగైరా ఎప్పుడూ లేవు బుద్ధి తెలిసి నేనే గుడికి వెళ్ళలేదు

కాలేజీ కెళ్ళడం సినిమాలూ,షికార్లూ మధ్య మధ్యలో అమ్మాయిల్నేడిపించడం, ఇవే రా వు గా రూ నా దిన చర్యలు; మామూలుగానే ఇ వా ళ సాయంత్రం బీచ్‌లో 'మాలతి' ఎదురైంది మాలతి మునుపు ఎన్నోసార్లు తప్పించుకుపోయింది ఆమెను ఏడిపించాలని మరీ పట్టు పట్టాను. ఆమె వెనకాల నీడలా మెదిలాను

వర్షం వచ్చి, ఆమె తల దాచుకోడానికి రామకృష్ణ మఠ ఆశ్రమం వరండా మీదకి చేరితే, నేనూ పరిగెత్తాను వెనకాలే అక్కడే రావుగారూ విచిత్ర పరిస్థితి;

బైట జనసమూహంతో కోలాహలంగా ఉన్నా, లైట్లులేక గాలి హోరులో త్రొక్కిసలాట జరుగుతున్నా, ప్రశాంతంగా భవ బంధాన్ని నిర్మూలన చేసే నిరంతర మంద హసిత, భాగస్వరూప రామకృష్ణుల వర్ణ

చిత్రాన్ని నిశ్చలనంగా వెలుగుతున్న కొవ్వొత్తి కాంతిలో చూసి నప్పుడు ఏదో శక్తి నాలో చేరి ''వెళ్ళు వెళ్ళు, అక్కడ కూర్చో'' అని బోధించినట్టుగా అనిపించింది రావుగారూ.

అలా వెళ్దామనుకొన్న నాకు ఈ తడిసిన బట్టలూ....ఎర్రమట్టి మయమైన కాళ్లూ ప్రోత్సాహ మివ్వలేదు.

అదీగాక, ఎవడి తుంటరి చర్యకో గురైన 'మాలతి' అభిమానం కాపాడు కోడానికి మందిరంలోకి అప్పుడే వెళ్ళడం వల్ల....చెప్పులు విప్పుకుని కాళ్లు శుభ్రంగా తుడుచుకున్నా, నా వెనకాల మూకకి భయపడి వెళ్ళడం మానేశాను.

కానీ ఒకటి రావుగారూ!...

జీవితాన్ని సార్ధకం చేసే ఆ పరమ పావనమైన ఆశ్రమ వాతావర్ణంలో నలుగురితో పాటు నేనూ కొంతసేపు ధ్యానంలో గడపాలనే కోరిక నరనరాల్లోంచిఉప్పొంగి పొరలి వచ్చింది.

అయితే, అలా లోపలికెళ్ళలేక పోతే, కనీసం వరండాలోనైనా నిశ్శబ్దంగా ఉండాలని ఎవరో చెప్పినట్టుగా కూడా స్ఫురించింది రావుగారూ.

ఇది, హాయి గొలిపే మధురాతి మధురమైన అనుభవమే అయినా, నా జీవిత ప్రసక్తి దృష్ట్యా ఇదొక చిత్రాతి విచిత్రమైన అనుభవం.

అందుకే.

నా ఈ అనుభవాన్ని నాలోనే దాచుకోవడం 'గిల్టీ' గా ఫీలై మీకు చెబుతున్నాను రావుగారూ....'' కిటికీ రెక్క పట్టుకుని ఆవేశంగా చెబు తూ ఆగిపోయాడు సుధాకర్.

మా ఇద్దరి మధ్యా కొన్ని క్షణాల నిశ్శబ్దం.

''సారీ! చూసుకోలేదు'' అని పదిహేన్నిమిషాల తరవాత 'మాలతి' వెళ్ళిపోదామని వెనక్కి తిరిగి అనే దాకా ఆమె నా గుండెల నానుకుని ఉందని కూడా నాకు స్ఫురించలేదు రావుగారూ....సుధాకర్ చెప్పుకు పోతున్నాడు.

భౌతికంగా వింటున్నాను.

సుధాకర్ ధోరణిలో ఆవేశం....తన్మ

---

○ 'అదే పదివేలను కొన్నాను' పరమేశంగారి ఊతపదం. 'సినిమా కెళితే టికెట్ దొరకలేదు తిరిగి రావడానికి రిక్షా దొరికింది అదే పదివేలను కొన్నాను.' ఇలా వుంటాయి ఆయన మాటలు ఒకసారి లాటరీ తగిలిందాయనకు. రెండో బహుమతి పొంది బహుమతి సొమ్ము రెండు లక్షలూ భద్రంగా తెచ్చుకొని, మిత్రులతో ముచ్చటిస్తు 'ఫస్టు ప్రైజు అయిదు లక్షలు రాలేదు; రెండు లక్షలు మాత్రమే వచ్చింది. ఏం చేస్తాం అదే పదివేలను కొన్నాను' అన్నాడు.




యత్వం....ఏదో చెప్పుకోలేని వేదాంతం ఉట్టి పడుతున్నాయి.

"దేవుడున్నాడా, లేడా అది కాదు ప్రశ్న!

పాప భీతి చాలు నమ్మకాలకి.

పశ్చాత్తాపం పాపాల్ని రద్దు చేస్తుందంటారు!

అసలు పాపానికి ఆస్కారం ఏదిక్కడ?

తనలో రాగలిగిన అద్వితీయమైన మార్పుని, జీవితాన్ని సార్ధకంచేసే అనుభూతిని, తప్పుడు చేష్టల కంటి పొరను రూపు మాపిన జ్ఞానోదయాన్ని కడుపులో దాచుకునే మనస్తత్వం కలవాడు కాదు

సుధాకర్ అదృష్టవంతుడు.

"రావుగారూ!...సు ధా క ర్ చెప్పబోతున్నాడు.

"మరి చెప్పకు సుధా...నువ్వుచెప్పింది అర్థం చేసుకోడం కాదు కదా, వినే స్థితిలో కూడా లేను." నేనే వారించాను.

"నిజమా" అన్నట్టు ఆశ్చర్యంగా చూశాడు.

"అవును" అన్నాను పైకే!

కాసేపు మాట్లాడం మానేసి ఆలోచించ సాగాను.

సుధాకర్. అలాంటి మనిషి కాబట్టే అతని గురించి వాపోయాను మొదట్లో.

మొదటిసారి నేను మాత్రం ఏమనుకున్నాను ఆ వాతావర్ణంలో అవును, ఏమనుకున్నాను?

ఏమనుకున్నానో చెప్పే పరిస్థితా నాది?

కానీ, ఒక్కటి మాత్రం చెప్పగలను!

వర్షంలో తడిసైనా వెంటనే అక్కడ్నుంచి వెళ్ళిపోవాలనిపించింది!....

ఎందుకు వెళ్ళాలనిపించిందో చెప్పకుండా దాచడానికి నేనూ 'గిల్టీ' ఫీలవుతున్నాను.

మరందుకే....ఈ కథ!